16

ఆదివారం
2, ఆగస్టు 2009
హైదరాబాద్
ఆంధ్రజ్యోతి

# విదేశాలలో ఎంబీబీఎస్ విద్యనభ్యసించడం సులభం

**జూబ్లీహిల్స్, ఆన్‌లైన్:** ప్రస్తుత పరిస్థితుల్లో విదేశాలలో ఎంబీబీఎస్ విద్యను పూర్తిచేయడం ఎంతో సులభమని మెడికో అబ్రోడ్ మార్కెటింగ్ డైరెక్టరు టి.పూర్ణ చంద్రరాజు అన్నారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని మెడికో అబ్రోడ్ వారి ఆధ్వ ర్యంలో విదేశాలలో ఎంబీబీఎస్ పూర్తిచేసిన విద్యార్థులను అభినందించి సత్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా విదేశా లలో ఎంబీబీఎస్ చదవడానికి వెళ్లిన 600 మంది విద్యార్థుల్లో ఇప్పటి వరకు 50 మంది విద్యార్థులు ఎంబీబీఎస్‌ను పూర్తిచేశారని ఆయన అన్నారు. విదేశాలలో వెళ్లి ఎంబీబీఎస్ చదవాలంటే ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుందనే అపోహ విద్యా ర్థుల తల్లిదండ్రులలో ఉందని అన్నారు. ఆ అపోహను తొలగించడానికే చైనా, ఉక్రెయిన్, నేపాల్‌లలో కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తిచేసిన విద్యార్థులతో సమా వేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విదేశాలలో ఉన్న ఎంబీబీఎస్ కళాశాలలో కేవలం ట్యూషన్ ఫీజును మాత్రమే చెల్లించి అక్కడ ఎంబీబీఎస్ పూర్తిచేయవచ్చని అన్నారు. ఎంబీబీఎస్ పూర్తిచేసే కాలం నాలుగున్నర సంవత్స రాలు కాగా సంవత్సరానికి 2 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన



సదస్సులో మాట్లాడుతున్న పూర్ణచంద్రరాజు

పేర్కొన్నారు. విద్యార్థులు విదేశాలకు వెళ్లి ఎంబీబీఎస్ చదువాలనుకుంటే న్యూఢిల్లీలో అర్హత సర్టిఫికెట్ ఇస్తారని అన్నారు. ఇంటర్ రెండవ సంవత్సరం పూర్తిచేసుకుని బీపీసీలో 50శాతం ఉత్తీర్ణత కలిగిఉంటే సరిపోతుందన్నారు. విదే శాలలో డాక్టర్ (ఎంబీబీఎస్) పూర్తిచేసుకున్న సంజీవకుమార్, అల్తాఫ్, సోమేశ్వ ర్‌రావు, మధుసూధన్ మాట్లాడుతూ అక్కడి కళాశాలలో అన్ని వసతులు ఉన్నా యనీ వారు తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలకు విదేశాలకు వెళ్లి విద్యన భ్యసించే అవకాశాలను తెలియచేయడం కోసమే ఈ సదస్సును ఏర్పాటు చేసి నట్టు డైరెక్టరు రాజారామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాలలో చదువుకుని ఎంబీబీఎస్ పూర్తిచేసుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు, యాదగిరిగుట్ట మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.